# మిసిమి

(A Telugu Fortnightly)



25-7-1990

# మిసిమి

**MISIMI**

(A Telugu Fortnightly)

సంపుటి 1 | **25-7-1990** | సంచిక 11


విషయసూచిక


## సింగ్మండ్ ఫ్రాయిడ్‌కి గ్రహణమా?

— ఎ. వెంకటేశ్వర రెడ్డి



ఒక రూపాయి

cal Politics), జెన్ బౌద్ధం (Zen Buddisim) లాంటివి వచ్చినా మనోవిశ్లేష ణనే ఆదరించడం జరిగింది. విశ్లేషణకుడు మతానికి, రాజకీయానికి, తత్వానికి ప్రత్యామ్నాయాన్ని అందించగలిగాడు.

ఫ్రాయిడ్ జీవిత రహస్యాలను కనుకొన్నాడు. తండ్రిని ద్వేషించి తల్లిని కామించే ఇడిపస్ కాంప్లెక్స్‌ని, చిన్నప్పటి అనుభవాలు పెద్దైన తరువాత 'పునరాగమనం' చేస్తాయనే సత్యాన్ని, అచేతనతకు అర్థాన్ని, మనిషి మానసికాశాన్ని విపులంగా చిత్రించాడు.

అయితే ఫ్రాయిడ్ సిద్ధాంతాలను భౌతిక శాస్త్రాలలో లాగా ప్రయోగాల ద్వారా నిరూపించడం సాధ్యంకాదు. హేతువుతోను, అనుభవంతోను సమవాదంతోను వాటిని అంగీకరించాలిసిందే తప్ప మరోమార్గంలేదు. అందువల్ల ఫ్రాయిడ్ సిద్ధాంతాలను అవుననే వారు, కాదనే వారు విరివిగానే దొరుకుతారు. మూల సిద్ధాంతాలను వ్యతిరేకించడం లేదు. ఆ సిద్ధాంతాలు ప్రతిపాదించిన శాస్త్రజ్ఞుని నీతి నిజాయితీలను శంకించడం లేదు. ఈ రెండింటిని కొంతమంది కలగాపులగం చేశారు. ''తన సిద్ధాంతాలను ఋజువు చేసుకోవడానికి ఫ్రాయిడ్ అనేక అవకతవకలకు పాల్పడ్డాడు, నీతి నిజాయితీలను పణంగా పెట్టాడు'' అన్నారు కొందరు ఇటీవలి పరిశోధకులు. రోగులు ఏమిచెప్పినా, ఫ్రాయిడ్ వారు చెప్పిన విషయాలను సాగదీసి, విపరీత వ్యాఖ్యానంచేసి ఏదోవిధంగా తనసిద్ధాంతాన్ని బలపరిచేవిధంగా మార్చివేశాడన్నారు. రోగికి నయంకాకపోయినా పూర్తిగా నయమైందని చెప్పి పంపివేశాడన్నారు. ఇద్దరు రోగులను తమ జీవితభాగస్వాములకు విడాకులిచ్చి, వారిద్దరిని వివాహ మాడవలసిందిగా సలహా ఇచ్చాడన్నారు. ఈ విధంగా ఫ్రాయిడ్ నిజాయితీని శంకించాలిసిన అవసరాన్ని ఇటీవలి పరిశోధకులు ఋజువు చేశామని భావించారు.

ఈ పరిశోధకులు ఎన్నుకొన్న ఒక మార్గం - అప్పట్లో ఫ్రాయిడ్ వ్రాసి ఇప్పటివరకు బయటి ప్రపంచానికి తెలియకుండా దాచిన ఉత్తరాలను వెలికితీసి వాటిని సాక్ష్యంగా చేసుకోవడం. రెండవ మార్గం అప్పటి రోగులలో ఇప్పటికీ బ్రతికి ఉన్నవారిని, లేదా వారి స్నేహితులను, బంధువులను ఇంటర్వ్యూ చేయడం. ఈరెండు పద్ధతులు అంత విశ్వసనీయాలు కావు. మొదటిదానిలో ఫ్రాయిడ్ తనఉత్తరాలలో తన సిద్ధాంతాలకు వ్యతిరేక సాక్ష్యాన్ని రాయడు. వ్యతిరేక సాక్ష్యం ఉంటే ఆ విషయాన్ని ఆ కేసుచర్చలో ఉటంకిస్తాడేతప్ప, కేసు చర్చలో ఒకటివ్రాసి, దానికి వ్యతిరేకంగా ఎవరికో వ్రాస్తే ఉత్తరాలలో మరోకటి వ్రాయడు. ఈ పరిశోధకులెవరు అటువంటి ఉత్తరాలను బయటపెట్టలేదు. పోతే రెండవ పద్ధతిలో - రోగులను, లేదా వారి స్నేహితులను ఇంటర్వ్యూ చెయ్యడం ఎంత విశ్వసనీయత ఉంటుందో ఎవరూ ఎరుగనిది కాదు. పృచ్ఛకుని ఉద్దేశాన్ని బట్టి విషయసేకరణ జరుగుతుంది. సరే ఏది ఏమైనా ఇటీవలి పరిశోధకులు ఋజువు చేశామనుకొన్న విషయాలను పరిశీలిద్దాం.

న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన జాన్ కెర్ అనే పరిశోధకుడు ఇలా అంటాడు: ''గత పదిహేను సంవత్సరాలుగా ఫ్రాయిడ్ రోగుల గురించి ఎంతో విషయాన్ని సేకరించాము. మేము సేకరించిన విషయాలను ఫ్రాయిడ్ ఎక్కడా

తనరోగుల సంబంధ 'చర్చ'లో పేర్కొన లేదు'' ఉదాహరణకు ఆయన డా. ఫ్రింక్ అనే రోగిని పేర్కొన్నాడు. ఈ రోగివిషయంలో ఫ్రాయిడ్ దాచిన, ఇప్పుడు వెలుగుచూసిన విషయాలు ఆయన (రోగి) కూతురు చేసిన పరిశోధనల ద్వారా బయటపడ్డాయి.

డా. ఫ్రింక్ ఒక సైకియాట్రిస్ట్. 1920 ప్రాంతాల్లో ఫ్రాయిడ్ దగ్గర చికిత్స చేయించుకున్నాడు. అంతకు కొంతాకలం ముందు ఆంజెలికా బిజూర్ అనే కోటీశ్వరుని భార్యగూడ ఫ్రాయిడ్ దగ్గర చికిత్స చేయించుకొంది. ఫ్రింక్‌ని తన భార్యకు విడాకులిచ్చి, బిజూర్‌ని తన భర్తకు విడాకులిచ్చి, వీరిద్దరిని వేరే పెళ్ళిచేసుకోవలసిందని ఫ్రాయిడ్ ప్రోత్సహించాడని అభియోగం. దీనికి ఋజువు ఫ్రింక్ కూతురు చెప్పిన సాక్ష్యమే: ''తాను గుప్త సజాతి లైంగికుడనీ (Latent Homosexual) తన భార్యను (మా అమ్మను) విడనాడి బిజూర్‌ని వివాహమాడితే తన ఔద్వేగిక సపస్యలు (Emotional Problems) విడిపోతాయనే నమ్మకంతో నాతండ్రి చికిత్సనుంచి తిరిగి వచ్చాడు'' అని హెలెన్ ఫ్రింక్‌క్రాఫ్ట్ (ఫ్రింక్ కూతురు) అంది. అంతేకాదు ''ఫాయిడ్ నాతండ్రిని, తల్లిని, సవతి తల్లిని - ముగ్గురిని ఉపయోగించుకొన్నాడు. సైకో ఎనలిటిక్‌ఫండ్ కోసం చందాలివ్వమన్నాడు. మాసవతి తల్లి డబ్బుకోసం ఫ్రాయిడ్ కుట్ర చేశాడు'' అంది హెలెన్.

(చందా అడగడం కుట్రకాదు. విడాకుల విషయంలో ఫ్రాయిడ్ ప్రోత్సాహం ఉందనే అపవాదు ఒకటి ఉందని ఎర్నెస్ట్ జూన్స్ తన ''కోర్టు బయాగ్రఫీ'' (జూన్స్ వ్రాసిన అధికారిక జీవితచరిత్రలో వ్రాశాడేతప్ప అది వాస్తవమని వ్రాయలేదు).

మరో రోగి అనా'O' ఈమె అసలు పేరు బెర్తా పాపెన్‌హైమ్. ఈ రోగి చరిత్ర సైకో ఎనాలిసిస్ పరిణామంలో మైలురాయి. 1930లో జర్మనీలో సంఘసేవిక ఈమె. ఈమెకు రోగం అనేకమార్లు తిరగబెట్టినా ఫ్రాయిడ్ పూర్తిగా నయమైందని చెప్పుకొన్నాడని, ఇటీవల పరిశోధకుడొకడు (హెన్రీ ఎలెన్ బర్గర్ - మాంట్రేల్ విశ్వవిద్యాయలయంలో ఆచార్యుడు) 1970లో స్విస్ శానిటోరియమ్ లోని ఆ రోగికి సంబంధించిన రికార్డులను పరిశీలించి చెప్పాడు.

లిటిల్ హాన్స్ అనే రోగి విషయంలోనూ, ఫ్రాయిడ్ రోగి చెప్పిన విషయాలను తన సిద్ధాంతాల కనుగుణంగా మలుచుకొన్నాడని. స్టాడ్లెన్ అనే ఆయన హాన్స్‌ను ఇంటర్వ్యూచేసి నిరూపించానన్నాడు.

''ఐదు సంవత్సరాల హాన్స్‌కు గుర్రాలంటే చచ్చేభయం. దీనిని అశ్వభీతి (Horse Phobia) అంటారు. ఈ భీతి వృషణ విచ్ఛేదభీతి (Castration complex) (వృషణాలను తీసివేసిన నపుంసకునిగా మారుస్తారనే భయం) నుంచి జనించిందని ఫ్రాయిడ్ అన్నాడు. ఇది ఏన్ కాంప్లెక్స్ సిద్ధాంతం ప్రకారం పిల్లవాడు తల్లిని కామించడంలో తండ్రితో పోటీ పడతాడు? ఆ పోటీలో తండ్రి తనకంటె బలశాలి, పెద్దవాడు కావడాన, 'బెల్లకాయ కోసివేస్తానని' తండ్రి బెదిరింపు పిల్లవానిలో భీతిగా నాటుకుపోతుంది. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా ఫ్రాయిడ్ 'అశ్వభీతిని' సాగదీసి ఇడిపస్ కాంప్లెక్స్‌గా మార్చివేశాడు అని.

ఫ్రాయిడ్ వ్రాసుకొన్న రోగులకు సంబంధించిన నోట్సులలో నేటికీ లభ్య

* The crime of which you stand convicted is much too prevalent.

* My own house was done last week I lost my golf club, the Magimix, everything.

* My client, who is a man of unblemished character.

* My client whom the fuzz have been after for years, but who until now, has always been just too smart for them.

* I do not know whether your Lordship would be prepared to indicate whether, in the event of a plea of guilty, your Lordship would be prepared to consider the possibility of a non-custodial sentence?

* Yes - then I can cut along to the Test match/the Derby/have my hair shampooed-it's beginning to tickle under my wig/Cynthia Payne's party/lunch at the Garrick. No - they will give me another case to try when I wrap this one up so why rush things?

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt.Ltd.
1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyderabad-500 020.

Phone: 67148/66909.
Grams: CARDI CAP.
Telex: 0425-2043 NAAP IN

AN ADVANCED
TECHNOLOGY
FOR AN IMPROVED
QUALITY OF LIFE

NATCO

NATCO FINE PHARMACEUTICALS PVT. LTD.
Regd off: 1-10/12, Ashoknagar, Hyderabad-500 020.